మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 24 ఏప్రిల్ 2024 పేజీలు 8

# లంగా, లఫంగ మాటలు చెప్పేటోన్ని కాదు

- స్థానికత, అభివృద్ధి, సెంటిమెంట్‌తో ప్రసంగం
- అవకాశం నాకు కాదు ఉమ్మడి పాలమూరు జిల్లాకు
- పార్టీలను పక్కన పెట్టండి నాకు చేయూతనివ్వండి అభివృద్ధి చేసుకుందాం
- నాగర్‌కర్నూల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆగస్టు 15లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ వారికి 500 బోనస్ ఇవ్వకపోతే రాజీనామా చేయాలంటూ హరీష్ రావు చేసిన సవాలను తాను స్వీకరిస్తున్నారని జోగులాంబ సాక్షిగా ఈ రెండు వాగ్దానాలను నెరవేరుస్తానని నీవు నీ మామ బిఆర్ఎస్ పార్టీని రద్దు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని బిజినపల్లి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి నిర్వహించిన జన జాతర బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. స్థానికత అభివృద్ధి సెంటిమెంట్ రగిలిస్తూ ప్రత్యర్థులైన టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులను గౌరవిస్తూనే వారిని రాజకీయంగా సీఎం తన ప్రసంగంలో ఎండగట్టారు. తెలంగాణ వస్తే ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందని ఆశించామని అయితే అలంపూర్ వరద బాధితులను ఆదుకుంటాను అన్న కెసిఆర్ నాడు మునిగిన ఇండ్లకు సంబంధించి ఒక్కరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించారని సీఎం ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఇతర ప్రాజెక్టుల వద్ద కుర్చీ వేసుకుని ప్రాజెక్టులను పూర్తి చేస్తానన్న కేసీఆర్ మందు కొట్టి ఫామ్ హౌస్ లో పడుకున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని టిఆర్ఎస్ బిజెపి పార్లమెంట్ అభ్య అభ్యర్థులతో తనకు ఇలాంటి పోటీ లేదని మహబూబ్నగర్ బిజెపి అభ్యర్థి అరుణమ్మ అసెంబ్లీ ఎన్నికల్లో తన నియోజకవర్గంలో బిజెపి డిపాజిట్ కూడా కోల్పోయిందని అలాంటి ఆమెతో నాకేం పోటీ అని ప్రశ్నించారు

2లో

**రెండు గంటల ఆలస్యం..** షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ లో నిర్వహించిన జన జాతర సభకు సాయంత్రం నాలుగు గంటలకు రావాల్సి ఉంది ఆరు గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరాల్సి ఉంది అయితే కొడంగల్ నియోజకవర్గం మద్దూరు నుండి ఆయన ఆరున్నర గంటలకు నాగర్ కర్నూల్ చేరుకున్నాడు దాదాపు 28 నిమిషాలు ప్రసంగించారు ఈ సభకు డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధ్యక్షత వహించగా మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ కల్వకుర్తి వదపర్తి ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి మేఘారెడ్డి లు ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ గద్వాల్ జెడ్పి చైర్మన్ సరిత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మహబూబ్‌నగర్‌లో హోరా హోరి ప్రచారం

- ప్రముఖుల పర్యటనలు జోరు
- రేపటితో ముగియనున్న నామినేషన్ల ఘట్టం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** లోక్ సభ ఎన్నికల ప్రచారం మహబూబ్‌నగర్ జిల్లాలో హెూరా హెూరిగా సాగుతుంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌యస్ పార్టీలు నువ్వానేనా అనే రీతిలో తలబడుతున్నాయి. ఇటు మహబూబ్ నగర్, అటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాలలో అభ్యర్థులు రాజకీయ పార్టీలు ప్రచారాన్ని రక్తి కట్టిస్తున్నాయి. ఆయా పార్టీల అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించేందుకు ఇప్పటికే ఎంతో మంది ప్రముఖ నాయకులు సుడిగాలి పర్యటన జరిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుండి మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్ చేశారు. తాజాగా యంఐయం పార్టీ తరపున గద్వాలకు చెందిన యంఐయం నాయకుడు మున్నా బాషా నామినేషన్ దాఖలు చేశారు. అటు నాగర్‌కర్నూల్‌లో కూడా ప్రధాన అభ్యర్థులు తమతమ నామినేషన్లు వేశారు. ఈ నెల 25వ తేదీ నాటికి నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. 25న నాగర్‌కర్నూల్‌లో బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయ్ పటీల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అథితులుగా హాజరు కానున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లాలో అలంపూర్ చౌరస్తా వద్ద బిఆర్‌యస్ నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. కాగా మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే 5 సార్లు పర్యటించారు. మంగళవారం మద్దూర్ మండలంలోని భావోజీ జాతరలో పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్

మిగతా 2లో

## కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన విజయవంతం చేయాలనీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి కెసిఆర్ వస్తున్నారని అన్నారు. రోడ్ షోతో పాటు క్లాక్‌టవర్‌లో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. గ్రామాల నుంచి స్వచ్ఛందంగా సభకు వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వంద రోజులలో హామీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలలో విశ్వాసం కోల్పోయిందాని చెప్పారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం తో పాటు తప్పుడు ప్రచారంతో ఎన్నికల్లో గెలిచారని అన్నారు. పెన్షన్ ఇవ్వలేదని మహిళలు.. రైతుబంధు.. రుణమాఫీ చేయలేదని రైతులు.. ఉద్యోగాలు ఇవ్వలేదని యువత ఇలా అన్ని వర్గాలు ప్రభుత్వం పై కోపం తో కోపంతో ఉన్నారని చెప్పారు. శాసన సభ ఎన్నికల్లో బీజేపీ.. కాంగ్రెస్ ఏకం అయి బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించేందుకు ప్రయత్నించారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ వెంకటేష్ గుప్త, మాజీ గ్రంధాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, రమణ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, మల్లు నర్సింహా రెడ్డి, దేవేందర్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్, వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ పరిశీలించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లను జూన్ 4 వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న మార్కెట్ యార్డులో లెక్కించనున్నారు. ఇందుకుగాను కౌటింగ్‌కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారం వనపర్తి కలెక్టర్ తేజస్‌తో కలిసి రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్ మార్కెట్ యార్డును సందర్శించారు. 7 నియోజకవ ర్గాల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఈవిఎం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్‌కు అవసరమైన టేబుళ్ళు ఎక్కడ ఎర్పాటు చేయాలి అందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి ,గద్వాల అల్లంపూర్ నియోజకవర్గాల నుండి వచ్చే ఈ వి.యం లు, పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సులు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములు, సీసీ కెమెరాలు నిబంధన ప్రకారం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రవేశం, బారికేడింగ్, ఓట్ల లెక్కింపుకు వచ్చే సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించిన వాహనాలు నిలుపెందుకు పార్కింగ్ స్థలం, ఏర్పాట్లపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా రిటర్నింగ్ అధికారి వెంట వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్లు, సంచిత్ గంగ్వార్, యం. నగేష్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.



## పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసుకుందాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పాలమూరు పట్టణం లోని పురాతన దేవాలయాలను కలిసి కట్టుగా అభివృద్ధి చేసుకుందాం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన వీర హనుమాన్ విజయ యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాలమూరు పట్టణంలో ఎన్నో అతి పురాతన దేవాలయాలు ఉన్నాయి, హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాలను సందర్శించడంతో తెలిసిందని, ఇక్కడ పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బాలకిష్టయ్య, ఎన్ పి. వెంకటేష్ వసంతం వెంకటేశం, ఎంఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## మాటలు చెప్పేటోన్ని కాదు

(మొదటిపేజీ తరువాయి)

దొంగలకు సద్దిమూటలు మోసే వాళ్లు ప్రత్యర్థులకు కత్తులు అందించేవారు జిల్లా అభివృద్ధికి అడ్డంకిగా మారే వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పరోక్షంగా డీకే అరుణ ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి గురించి మాట్లాడుతూ ఎంపీ రాములు కు సన్ స్ట్రోక్ తగిలిందని ఆయన కొడుకు తండ్రిని ఇంట్లో పెట్టి తాళం వేసి బీజేపీ టికెట్ తెచ్చుకున్నాడని విమర్శించారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అయితే ఆయన ఎంచుకున్న దారి సరైంది కాదన్నారు. దొరల గడీలను కూల్చివేస్తానని తాను ప్రభుత్వ ఉద్యోగ పనిచేయని వ్వడం లేదని అందుకే ప్రజా జీవితంలోకి వస్తున్నారని రాజీనామా చేసినా ప్రవీణ్ కుమార్ దొరల గడీల వద్ద చేతులు కట్టుకొని నిలిచడం బాధాకరమన్నాడు. నిజంగా ప్రవీణ్ కుమార్ దళితులు ప్రజల పక్షాన పోరాడే పోరాడాలనుకుంటే తను ఉన్న బీఎస్పీలో గాని కాంగ్రెస్లో గాని చేరి ఉంటే ఆ అవకాశం ఉండేదని అలా కాకుండా నాలుగు కోట్ల ప్రజలు తిరస్కరించి 100 అడుగుల గోతిలో పాతిపెట్టిన కేసిఆర్ సమాధి వద్ద దండలు వేసి మద్దతు పలకడం ఏంటి అని ప్రశ్నించారు. దోమకు పెద్ద తొండం ఉన్న ఏనుగు కాలేదని కెసిఆర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురించి పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. 70 ఏళ్ల తర్వాత తిరిగి పాలమూరు జిల్లాకు ఒక సువర్ణ అవకాశం వచ్చిందని ఆ వచ్చిన అవకాశం తనకు వచ్చింది కాదని పాలమూరు జిల్లాకు వచ్చిన ఈ అవకాశాన్ని ఆగం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను వమ్ము చేయాలని ఇందుకు పార్టీలకతీతంగా కులాలు, మతాలకతీతంగా తనకు మద్దతు పలకాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు .ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థులు వంశీచంద్రెడ్డి మల్లురవిలను గెలిపిస్తే పార్లమెంటులో గళం వినిపించేందుకు సుప్రీంకోర్టులో ఉన్న ఏబిసిడి వర్గీకరణ బిసి ఏ గ్రూపులో ముదిరాజులను చేర్చడం లాంటి విషయంలో సరైన వాదనలు వినిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు హామీ ఇచ్చారు.

## హెూరా హెూరి ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ నెల 26, 27 తేదీలలో మాజీ ముఖ్యమంత్రి బిఆర్యస్ అధినేత కెసిఆర్ ఉమ్మడి జిల్లాలలో పర్యటించనున్నారు. మహబూబ్నగర్లో, నాగర్కర్నూల్లో టిఆర్యస్ నిర్వహించే రోడ్షోలో కెసిఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఇదిలా ఉండగా నామినేషన్ ముగిసిన తర్వాత చాలామంది ప్రముఖ నాయకులు జిల్లాలో ఎన్నికల ప్రచారం లో పాల్గొంటున్నట్లు ఆయా పార్టీల నేతలు తెలిపారు. మొత్తంపైన ప్రముఖ నాయకుల సుడిగాలి పర్యటనలతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం హెూరెత్తింది.

## వైభవంగా అంజన్న శోభయాత్ర



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించా రు. ఉదయమే స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ అంజన్న శోభయాత్రను ఆయా గ్రామాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు.మండల కేంద్రంలో రెండవ వార్డులో వెలిసిన శ్రీ అటకరి ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమంతుడి శోభాయాత్ర యువత నృత్యాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.గ్రామ పురవీధుల గుండా అంజన్న శోభాయాత్రను ఉత్సాహంగా నిర్వహించారు.

## మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులుగా మల్లు దేవేందర్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులుగా మల్లు దేవేందర్ రెడ్డికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రం అందించారు. మండలం లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ కోరారు. గ్రామాలలో పంటలు ఎండి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరు కష్టపడి పని చేయాలని కోరారు. స్థానిక అభ్యర్థి అయిన మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లు నర్సింహా రెడ్డి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# అక్రమ అబార్షన్లు....

- ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు
- ప్రజలను మోసం చేస్తున్న ప్రైవేట్ డాక్టర్ల బాగోతం
- డాక్టర్ల కనుసైగలో మెడికల్ దందా
- పట్టించుకోని డ్రగ్ ఇన్స్పెక్టర్స్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్లు చేస్తూ లక్షల్లో దండుకుంటున్న ఆసుపత్రిని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కృష్ణ ఆదేశాల మేరకు వైద్యాధికారి శివకాంత్ మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రజా వైద్యశాల ఆసుపత్రిని సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన మహిళ గర్భవిచ్చితితో మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ ప్రజా వైద్యశాల పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్ ఆస్పత్రిని నడుపుతున్నాడు మహిళ కుటుంబ సభ్యులు గర్భవిచ్చితి కేసులో రమేష్ సంప్రదించారని ఆరోపణలు ఉన్నందున గత వారం రోజులుగా పేపర్లలో అట్టి విషయంపై వైద్యాధికారులు స్పందించి మహిళ కేసును నిజానిజాలు తెలిసేంతవరకు ఆసుపత్రిని సీట్ చేయడం జరుగుతుందని వైద్య ప్రభుత్వ అధికారులు తెలిపారు. అదేవిధంగా డాక్టర్ల కన సైదులు మెడికల్ దందా విచ్చలవిడిగా వసూలు చేస్తు అమాయక ప్రజలతో రోగాలకు మించి వసూలు చేస్తున్నారు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మాధవి పోలీస్ కానిస్టేబుల్ వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## పేటలో అంజనీపుత్రుని శోభాయాత్ర



**నారాయపేట టౌన్ మేజర్ న్యూస్ :** హనుమన్ జయంతి వేడుకలు నారాయణపేట జిల్లా కేంద్రం లో ఘనంగా నిర్వహిస్తున్నారు. బారంబావి నుండి మొదలైన హనుమాన్ శోభయాత్ర బజరంగ్దళ్ నాయకులు హిందూ సేవా సమితి బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ , ముఖ్య అతిథులుగా బిజెవైఎం రాష్ట్ర నాయకురాలు భార్గవి కల్యాణి పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొన్నారు. బీజేపీ జిల్లాఅధ్యక్షులు పడకుల శ్రీనివాస్, రతంగ్ పాండు రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు సత్య యాదవ్ అప్పిడి పల్లి రాము తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## బీడీ కార్మికుల కూలీరేట్లపై జరిగిన చర్చలు వాయిదా



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** మంగళవారం హైదరాబాదులో జరిగినటువంటి బీడీ కార్మికుల కూలీరెట్లపై జరిగిన చర్చలు బీడీ కూలి రేట్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి పెరిగిన వేతనాన్ని దృష్టిలో పెట్టుకొని దానిపై కూలి రేట్లు పెంచాలని యజమాన్యానికి కార్మిక సంఘాల నాయకులకు చర్చలు జరిగినవి చర్చలు విఫలం కావడంతో ఈ నెల 25వ తారీకు వాయిదా పడినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు ఈ చర్చల్లో బీడీ కార్మిక యాజమాన్యం నుండి విష్ణువర్ధన్ రెడ్డి సోహెల్ సెట్ వసీం సుధాకర్ రెడ్డి కార్మిక సంఘాల నాయకులు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీ యు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే సూర్యం ,రాష్ట్ర నాయకులు జే ఎన్ దేవదానం పి అరుణ్ కుమార్, ఏ సామెల్, కోళ్ల వెంకటన్న మరియు సిఐటియు నుండి వేణుగోపాల్, బుచ్చన్న, ఆర్యన్ రమేష్ ఏఐటీయూసీ. నుండి శ్యాంసుందర్, రాబర్ట్, ఐ ఎన్ టి యు సి నుండి దాస్, దేవరాజ్, బి.ఆర్ఎస్ కే వి.నుండి అబ్రహం ,తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్లో విద్యార్థులు సమయం వృధా చెయ్యకూడదు

### - ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్



**రాజాపూర్, మేజర్న్యూస్:** రాష్ట్రంలో పాఠశాలలకు ఎండాకాలం సెలవు ప్రకటించడంతో విద్యార్థులు సమయాన్ని వృధా చెయ్యకుండా తెలుగు, ఇంగ్లీష్, సెన్స్, గణితం మీద విద్యార్థులు పట్టు సాధించేందుకు కృషి చేయాలని రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత సమ్మర్ స్పెల్ మెటీరియల్స్ ను గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు హనుమప్ప, ఎల్లయ్య, వేంకటేశ్వర్ శెట్టి, ఛాత్రోపాధ్యాయులు సతీష్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాటిపాముల పాఠశాల విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో 2023-24 అకడమిక్ సంవత్సరం చివరి పనిదినం కావడంతో పాఠశాల విద్యార్థులకుఈ అకడమిక్ సంవత్సరంలో జరిగిన అన్నిరకాల పరీక్షలకు సంబంధించిన మార్కులతో కూడిన ప్రగతి పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీమ్) లో విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు సూచనలు చేయడం జరిగింది. వేసవి సెలవులలో విద్యార్థులు సమయం వృథా చేయకుండా సహ పాఠ్యాంశాలలో పట్టు సాధిండానికి కృషి చేయాలని, ఈ వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నందున బయట తిరగరాదని, ఈతకు వెళ్ళాలనుకుంటే ఖచ్చితంగా పెద్దవారి సమక్షంలోనే వెళ్ళాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్యగ, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి , రేణుక , మాధవి లత, రాజు, రవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి : మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటు అభ్యర్థిగా స్థానికునిగా మరోసారి అవకాశం కల్పించిన సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉంటూ మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ఏర్పాటు అయిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.గత పదేళ్లుగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పని చేసిన విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ మన్నాన్కు ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని మోమిన్ వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పనిచేస్తూ గత నెలలో పదవి విరమణ పొందిన అబ్దుల్ మన్నాన్ను ఆయా ప్రభుత్వపాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు బంధుమిత్రులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పదవీ విరమణ సన్మాన ఉత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖధికారి రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని అబ్దుల్ మన్నాన్ సేవలను కొనియాడారు.

## అభిమన్యు రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల బీఆరెస్ పార్టీ యువ నాయకులు దోండ్లపల్లి యంపీటీసీ అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలను పురస్క రించుకొని మండల కేంద్రములో అభిమన్యరెడ్డి అభిమానులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెండె శ్రీనివాస్ కేశవులు జైపాల్ రెడ్డి అంజయ్య గిరి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన గుడ్ షెఫర్డ్ పాఠశాల విద్యార్థులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో గుడ్ షెఫర్డ్ పాఠశాలలో 8 మంది విద్యార్థులు గురు కుల సీట్లు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల సీట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందించి, విద్యార్థులకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గురుకులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుడ్ షెఫర్డ్ పాఠశాల విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల కృషితోనే ఈ గురుకుల సీట్లు సాధించినట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యన్మన్ గండ్ల బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ జంగయ్య



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మం గండ్ల గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు, మాజీ యంపీటీసీ జంగ య్య,సీనియర్ నాయకులు కొనింటి బాలయ్య,రియాజ్ తో పాటు 6మంది వార్డు సభ్యులు 60మంది మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాహిద్ మహేక్, హమీద్ మహేక్ రాంచంద్రయ్య ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి వంశి చంధ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తుల్సిరామ్ నాయక్ కొల్లి నర్సింహులు చిర్ప సత్యం, అంబదాస్ నాయక్ బంక వెంకటయ్య, నీలకంఠం,రాము,రఘు, పెంటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య : ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్



**పాలమూరు మేజర్ న్యూ స్:** ప్రభుత్వ పాఠశాల లోనే గుణాత్మక విద్య అందుతుందని తల్లిదం డ్రులు గుర్తించాలని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బోయపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందించడంతోపాటు,మధ్యాహ్న భోజనము, ఏకరూప దుస్తులు ఇస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి పత్రాలుఅందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమలయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం కవిత, సిఆర్పి కే శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు రాజ వర్ధన్, వెంకట స్వామి, విజయలక్ష్మి, లలిత, జలజ, సువర్ణ, అనిత, జ్యోతి, సత్యవతి పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స కేంద్రంలో పిల్లలు పుట్టని స్త్రీలకు వైద్యం

### - జిల్లా అధికారుల తనిఖీల్లో వెల్లడి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ .శశికళ గారు మరియు మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. స్రవంతి వెంకటాపురం గ్రామం ఐజ మండలం , లో ఎండి .గౌస్ పాషా మరియు ఎండి. అక్బర్ బాషా కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకసికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో ఆర్ఎంపి లు పిల్లలు పుట్టని దంపతులకు చికిత్స చేయడం గుర్తించారు. పిల్లలు పుట్టని స్త్రీలకు ఆయుర్వేద మందులు అయినటువంటి గాడిద గడప, మిరియాలు, ఎల్లిపాయలు, సొంటి, మొదలగునవి అన్నీ కలిపి ఒక మాత్రంగా తయారు చేసి ఇవ్వడం గుర్తించారు. అదేవిధంగా ఆయుర్వేద మందులతో పాటు అల్లోపతి మందులు(హార్మోనల్ టాబ్లెట్స్) కూడా పిల్లలు పుట్టని వారికి ఇవ్వడం, సుఖ వ్యాధులకు చికిత్సలు నిర్వహించడం గుర్తించారు. అదేవిధంగా ఈ ఇద్దరు ఆర్ఎంపీలు వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు నిర్వహించడం రోగులకు యాంటీబయాటిక్ మందులు ,పెయిన్ కిల్లర్స్ ,స్టెరాయిడ్స్, గ్లూకోజ్ బాటిల్స్, మొదలగు వాటితో చికిత్స చేయడం గమనించారు. అదేవిధంగా రోగులకు రక్త పరీక్షల కొరకు టెస్టులు రాసి ల్యాబ్ లకు రిఫర్ చేయడం, వివిధ రకాల ప్రైవేట్ హాస్పిటల్స్ కు, నర్సింగ్ హోమ్స్ కు, స్కానింగ్ సెంటర్స్ కు, సంబంధించిన రిఫరల్ స్లిప్స్ కలిగి ఉండడం, వివిధ రకాల సుఖ వ్యాధులకు చికిత్సలు అందించడం , మెడిసిన్స్ ఎక్కువ మొత్తంలో ప్రథమ కేంద్రంలో నిలువ ఉంచుకోవడం గమనించారు. అదేవిధంగా ఆర్ఎంపీల పేరు ముందు ల్యాబ్ రిపోర్ట్ పై డాక్టర్ అని రాసుకోవడం జరిగింది. ప్రథమ చికిత్స కేంద్రంలో ప్రథమ చికిత్స లు నిర్వహించకుండా క్వాలిఫైడ్ డాక్టర్స్ నిర్వహించే చికిత్సలు ఈ ఇద్దరు ఆర్ఎంపీలు చికిత్సలు నిర్వహిస్తున్నందున ఈ ప్రథమ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మూసి వేయడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తో పాటు ఇన్చార్జి డిప్యూటీ. డెమో కె. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# బంజారా ఆదివాసి కాంగ్రెస్ ప్రజా దీవెన యాత్ర ముగింపు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 21వ తారీకున జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి, జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.లింగం నాయక్ ఆధ్వర్యంలో ఫతేపూర్ మైసమ్మ దేవాలయం దగ్గర బంజారా ఆదివాసి కాంగ్రెస్ ప్రజా దీవెన యాత్ర ప్రారంభించిన సందర్భంగా నవాబ్‌పేట మండలపరిధిలోని తాండాలలో మంగళవారం ప్రచారం ముగిసిం ది. మండలకేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి వరకు మూడు రోజుల కాల వ్యవధిలో నవాబుపేట మండలంలో ఉన్న 28 తండాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకుని తమ సమస్యలను పరిష్కరించేం దుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.గిరిజన ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి బంజారా సత్తా చాటాలని కోరారు. ప్రతి తండాలో బంజారా ఓటర్లు భారీ సంఖ్యలో వచ్చి మమ్మల్ని ఆహ్వానించారు అని అన్నారు. ప్రచారం చేస్తూ కోలగుట్ట తాండ సందర్శిస్తున్న క్రమంలో తాండాకి రోడ్డు మార్గము లేదు.తండా ప్రజలకు రాకపోకలకి చాలా ఇబ్బందిగా ఉన్నది అని ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి సొంత ఉమ్మడి గ్రామపంచాయతీ కోలగుట్ట తాండకి నిధులు ఇవ్వలేని సరిగ్గా రోడ్డు సౌకర్యం కల్పించని ప్రస్తుత మహబూబ్నగర్ ఎంపీగా మరోసారి అవకాశం ఎలా అడుగుతారని లింగం నాయక్ మండిపడ్డారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తాండ వాసులకు కోరారు.తమ తాండాకు రోడ్డు సౌకర్యం కొరకు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రోడ్డు వేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ నీల్యానాయక్, సలహాదారు వి.మోహన్లాల్, జిల్లా కోఆర్డినేటర్ ఠాగూర్ నాయక్, కొల్లూరు ఎంపిటిసి తులసిరామ్ నాయక్, కొండాపూర్ ఎంపిటిసి జ్యోతిఅంబదాస్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే.భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, రామచందర్, యం.నగర్ టౌన్ చైర్మన్ తులసి రామ్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ రవి నాయక్,గోపాల్,మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎల్.ప్రేమ్ కుమార్ నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ గోపాల్ నాయక్,జాను నాయక్, సేవియా నాయక్,దశరథ్ నాయక్, వినోద్ బాబా, మల్లేష్, లింగ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, మహబూబ్నగర్ రూరల్ మండల వైస్ చైర్మన్ రాములు నాయక్ మరియు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం ప్రజా సేవ చేయడమే నా లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరిక్ వి డ్ సత్యపాల్ రెడ్డి తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శివ కుమార్ రెడ్డి కృషి వల్ల మండలంలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పార్టీ అధిష్టానం మేరకు ఏ పదవి ఇచ్చినా నమ్మకంతో పనిచేస్తూ మండలంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంతోసే వాళ్ళు జయంతి రోజున మండల గిరిజనులు అడిగిన వెంటనే సొంత ఖర్చులతో సంతు సేవాలాల్ విగ్రహాని ఇప్పించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని చల్లా వంశీ చందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

### - కౌకుంట్ల కాంగ్రెస్ మండల పార్లమెంట్ ఇన్చార్జ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, కౌకుంట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎం రాఘవేందర్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు పాలమూరు పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ప్రచార కార్యక్రమాన్ని కౌకుంట్ల స్థానిక దేవాలయంలో పూజలు జరిపి, ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, మేనిఫెస్టోలో కనబరిచిన ప్రతి హామీని పక్కాగా అమలుపరచి, దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తుందని, కౌకుంట్ల మండల పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి మరియు కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మండల అధ్యక్షులు ఆంజనేయులు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, అప్పంపల్లి ఇన్చార్జి గోవర్ధన్ రెడ్డి, మండల దాసర్ పల్లి ఇంచార్జ్ మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ ,వెంకంపల్లి ఇంచార్జ్ సుదర్శన్, ఇస్రంపల్లి ఇన్చార్జ్ తుమ్మల కృష్ణారెడ్డి, ముచ్చింతల ఇంచార్జ్ మాజీ దేవాలయ చైర్మన్ విజయ సారథి రెడ్డి, తిరుమలాపూర్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటగిరి ఇంచార్జ్ మాసి రెడ్డి, కౌకుంట్ల టౌన్ పార్టీ అధ్యక్షులు ప్రభు, తుమ్మల నరసింహారెడ్డి, ఎట్క.శ్రీనివాసరెడ్డి, జయన్న, మంగళి నరసింహులు ,కురవ కొండన్న, భీమ్ రెడ్డి, మన్నెపు రెడ్డి, వడ్ల సురేంద్ర చారి , ఎస్.శ్రీనివాసుల,కృపాదానం, విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పాశం కృష్ణయ్య యాదవ్, ఓ బి సి టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాకేష్, ఓబీసీ టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు రమేష్ మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
24 ఏప్రిల్ 2024

## వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ హనుమాన్ యోగ, కరాటే అసోసియేషన్ ఫౌండర్ కోటకదిర వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ నుంచి జూన్ 11 వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న వేసవి కరాటే శిక్షణ శిబిరం బ్రోచర్లను సోమవారం రాత్రి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో మానసికంగా ఎదగవచ్చని, నిరంతరం వ్యాయామం చేయాలని కోరారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ కోటకదిర వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్ టిపిసిసి వినోద్ కుమార్, ఓబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని ఏను గొండ రెడ్ క్రాస్ అనాథ ఆశ్రమం కు మంగళవారం వైద్య విద్యార్థి శ్రీయ నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. మహబూబ్ నగర్ కు చెందిన జ్యోతిర్మయి – చంద్ర మోహన్ దంపతుల కుమార్తె యం బి బి ఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థి పుట్టిన రోజు సందర్భంగా రెడ్ క్రాస్ అనాథ ఆశ్రమంకు మూడు బస్తాల బియ్యం, 25కేజీ ల వంట నూనె, 50కేజీ ల కంది పప్పు, 60దుప్పట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థిని శ్రీయ మాట్లాడుతూ అనాథ ఆశ్రమం కు చెందిన విద్యార్థులకు చేయూత నిస్తామని అన్నారు .దాతల కుటుంబాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అభినందించారు.

## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఆచార్యపూర్ గ్రామపంచాయ తీలోని వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరభద్రస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, ఎంపీటీసీ మహేందర్ నాయక్, నాయకులు రవి నాయక్, రాము నాయక్, రామస్వామి, విట్టల్ నాయక్, హనుమంతు ,వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులలకు ఎంపికైన దండు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని



**మక్తల్,మేజర్ న్యూస్:** గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకై నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రతిభను కనబరిచి బిసి గురుకుల బాలికల నర్వ కు ఎంపికైన మక్తల్ మున్సిపాలిటీ రెండవ వార్డు దండు ప్రాథమిక పాఠశాల విద్యార్థినిని జి.అభిసారిక ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలి పటేల్ శ్రీనివాసరెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అనిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "భేటీ పడవో – భేటీ బచావో"అన్నారు. అమ్మాయిలు ప్రతి రంగంలో ప్రతిభను కనబరుస్తూ ఘనమైన విజయాలను సాధిస్తున్నారని, పిల్లల తల్లిదండ్రులు వాళ్ళను చదువుకు దూరం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో సలేశ్వరం కిటకిట





**లింగాల, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పాపూర్ చెంచుపెంట గ్రామపంచాయతీ పరిధిలోని సలేశ్వరానికి మంగళవారం భక్తులు చీమలదండులా కదలి రావడంతో సలేశ్వరం కొండలు భక్తులతో కిటకిట లాడాయి. మధ్యాహ్నం ఎండలు ఎక్కువగా ఉండడంతో ఉదయం ,రాత్రి వేళల్లో అధిక సంఖ్యలో భక్తులు పర్యాటకులు తరలి వస్తుండడంతో అర్ధరాత్రి ఒక్కసారిగా రద్దీ అధికం కావడంతో ఉత్సవాల నిర్వహణలో ఉన్న చెంచులు సేవలు చేతులెత్తేసే పరిస్థితులు తలెత్తాయి. అటవీ శాఖ అధికారులు ఈ జాతరను మూడు రోజులకే కుదించడంతో ఒక్కసారిగా తెలుగు రాష్ట్రాల నుంచి కాక దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఈ ఉత్సవాలకు వేలాదిగా తరలిరావడంతో అడవంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. రద్దీ పెరగడంతో కిలోమీటర్ల మేర భక్తులు క్యూ లైన్ లో నిలబడి దర్శనం కోసం చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో పుల్లయ్య పల్లి, రాంపూర్ చెంచుపెంట వద్ద వాహనాలను పార్కింగ్ చేసి భక్తులను కొండల లోపలికి అనుమతించేవారు. కాగా ఈ ఏడాది ట్రాఫిక్ జామ్‌ను నివారించడానికి అధికారులు పుల్లయ్యపల్లి వరకు మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నారు. అచ్చంపేట నుండి రాంపూర్ వరకు ఆర్టిసి బస్సులు 160 రూపాయలు ఒకరికి వసూలు చేస్తుండగా మార్గమధ్యంలోనే పుల్లయ్యపల్లి వద్దనే భక్తులను దిచివేయడంతో అక్కడి నుంచి ఆటోకు 50 రూపాయలు చెల్లించి రాంపూర్‌కు వెళ్తూ ఉండడంతో భక్తులకు ఆర్థికభారంపడుతున్నది. ఎప్పటి మాదిరిగానే వాహనాలను రాంపూర్ వెళ్ళుటకు అనుమతించాలని భక్తుల కోరుతున్నారు. దుకాణ దారులు లీటర్ వాటర్ బాటిల్ 50 రూపాయలు వసూలు చేస్తుండడం లోయలో టెంకాయను 100 రూపాయలకు అమ్మడం వల్ల భక్తుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. డిప్యూటీ ఈఈ హేమలత ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బలరాం పలుచోట్ల ఏర్పాటుచేసిన భగీరథ నీళ్లే భక్తుల దాహార్తిని తీర్చుతున్నాయి. కొండ దిగాక సలేశ్వరం కొండలలో చెట్లవేర్ల నుంచి వచ్చే చల్లని రుచికరమైన నీటిని ఖాళీసీసాలలో నింపుకొని భక్తులు దాహార్తి తీర్చుకున్నారు. చెంచుపూజారులు భక్తుల తీర్థప్రసాదాలను ఇచ్చి విబూది అలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ కట్ట వద్ద భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. తలనీలాలకు 200 రూపాయలు వసూలు చేస్తుండడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం దారి పొడవునా ఎల్ఈడి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. లోయ ప్రాంతంలో దాతలు అన్నదానం, తాగునీటి సౌకర్యం కల్పించారు. మంగళవారం పౌర్ణమి కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు తగ్గట్టుగా ఏర్పాట్లను చేయకపోవడంతో భక్తులకు ఇక్కట్లు తప్పలేదు. అటవీశాఖ అధికారులు టోల్ గేట్ రుసుము వసూలు మీద ఉన్న ఆసక్తి భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపలేదని భక్తుల ఆవేదన చెందారు. జాతరను మూడు రోజులకే కుదిస్తూ కేవలం పగటివేళ్లలోనే సలేశ్వరానికి అనుమతి ఇవ్వడం వల్లనే ఎప్పుడు లేనంత విపరీతమైన రద్దీ పెరిగిందని ఇప్పటికైనా అటవీ రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి భక్తులకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ ఈ జాతరను మరో రెండు రోజులపాటు పొడిగించాలని భక్తులు, చెంచులు డిమాండ్ చేస్తున్నారు.





**సలేశ్వరం క్షేత్రం వెళ్లే దారుల్లో విద్యుత్ దీప కాంతులు..** నల్లమల దట్టమైన అడవిలోని పగలు కూడా చీకటిగా ఉండే లోతట్టు ప్రాంతంలో గల సలేశ్వరం లింగమయ్య క్షేత్రం రాత్రి వేళల్లో కారు చీకటిని పారద్రోలే విధంగా జనరేటర్ల సహాయంతో బిగించిన విద్యుత్తు దీపల కాంతులు భక్తులు పర్యాటకుల ప్రయాణానికి అనువుగా సౌకర్యంతంగా మారాయి. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు డిటిడిఓ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీఎంఓ తిరుపతయ్య పర్యవేక్షణలో మూడు జనరేటర్ల ద్వారా 120 పెద్ద ఫ్లడ్ లైట్లను సలేశ్వర క్షేత్రం వెళ్లే దారుల్లో బిగించి వెలుగులను ప్రసాదించారు. అడవిలో జన సంచారం ఉండే ప్రాంతాల్లో, ప్రమాదకరమైన లోయల్లో ఎత్తు పల్లాలు రాళ్ల మధ్యన భక్తులు నడిచే దారుల్లో డూమ్( ఫ్లడ్) లైట్లు బిగించడానికి అనువుగా ఉండే ప్రాంతాలను గుర్తించి పెద్ద పెద్ద చెట్లకు, కొమ్మలకు లైట్లు బిగించారు. ఈ సందర్భంగా ఏసీఎంఓ తిరుపతయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, డిటిడిఓ ఆదేశాల మేరకు భక్తులు,పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా ప్రయాణం సాగించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రమాదకరమైన అడవిలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్న మాజీ మంత్రి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ అమ్మవారి స్వామివారి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకంటే ముందు మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆలయ ఈవో కోరేంద్ర కుమార్ చైర్మన్ చిన్నకృష్ణయ్యలు అర్చకులు పూర్ణ కుమారుతో స్వాగతం పలికారు. ఆలయాలవిశిష్టతల గురించి ఆలయ అర్చకులు మాజీ మంత్రి కేటీఆర్‌కు వివరించారు. శ్రీ ప్రాంతంలో ఆలయాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ఆలయాలను అభివృద్ధి చేసుకునే విధంగా తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ కు ఆలయ ఈవో పాలకమండలి అమ్మవారి స్వామి వారి ఫోటోను అందజేశారు. వీరి వెంట అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఆలయలం దర్శించుకున్న మాజీ మంత్రి సతీమణి...** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సతీమణి అనిత మరియు శివమొగ్గ ఎమ్మెల్యే శారదాపురి తో కలిసి జోగులాంబ అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. అంతకంటే ముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ పాలకమండలి చైర్మన్ చిన్నకృష్ణయ్యలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరికి ఆలయంలో తీర్థ ప్రసాదాలను అమ్మవారి జ్ఞాపకను శేష వస్త్రాలను అందజేశారు.

## రమణీయంగా శ్రీ కోదండరామ స్వామి రథోత్సవం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్తి గల శ్రీకోదండరామ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం అర్ధరాత్రి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సాంప్రదాయరీతిలో పూజలు చేసి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహములతో రథోత్సవ శోభయాత్ర ప్రారంభంకాగా మంగళవారం ఉదయం వరకు సాగింది. వివిధ రకాల పూలతో విద్యుత్ దీప కాంతులతో అందంగా అలంకరించిన విమాన రథోత్సవాన్ని భక్తులు తిలకించి మండలం లోని లోతట్టు ప్రాంతంలో వెలసిన సలేశ్వరం లింగమయ్య దర్శించుకోవడానికి అర్ధరాత్రి నుంచి భక్తులు లింగాలకు తరలి రావడంతో భక్తుల తో ఆలయం జనసంద్రంగా మారింది. సోమవారం అర్ధరాత్రి ప్రారంభమైన రథోత్సవ కార్యక్రమం గ్రామ పురవీధుల గుండా సాగి మంగళవారం ఉదయం 8 గంటలకు దేవాలయ ప్రాంగణానికి చేరుకుంది. రాత్రి నుండే అడుగడుగునా మహిళలు మంగళహారతులతో రథాన్ని స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రామాలయంలో సీతా సమేత రామలక్ష్మణుల మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాకారులు రథం ఎదుట నిర్వహించిన కోలాటాలు, ఆటపాటలు అలరించాయి. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆటపాటల్లో కొద్దిసేపు పాల్గొని అందరిని ఉత్సాహ పర్చారు. విమాన రథాన్ని భక్తుల లతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ తాడుతో ముందుకు లాగి కదిలిస్తుండగా భక్తుల జైశ్రీరామ్, గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. సలేశ్వరానికి తరలి వెళ్ళుటకు పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు దేవాలయం వద్ద జాగరణ చేసి రథోత్సవ క్రమాన్ని తిలకించి ఉదయం నుండి పున్నమి ఉత్సవాల్లో పాల్గొని సలేశ్వరం లింగమయ్యను దర్శించుకోవడానికి అడవిలోకి వెళ్లారు. ఎటువంటి అవాంచనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవం లాగే సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ప్రశాంత వాతావరణంలో రథోత్సవ కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఉదయం నుండి హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండుగగా ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అన్నదాన కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమంలో పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధులు ఇంటి దగ్గరే ఓటు హక్కును వినియోగించుకోవచ్చు

### - జిల్లా సంక్షేమ అధికారి -జరీనా భేగం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** 85 సంవత్సరాలు నిండిన, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును ఇంటిదగ్గరే వినియోగించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది అని జిల్లా సంక్షేమ అధికారి జరీనా భేగం అన్నారు.మంగళవారం నవాబ్ పేట మండల కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం మండల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. ఓటు వేయడం 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడి భాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేస్ నోడల్ అధికారి శ్రీధర్ సుమన్, సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా కార్యదర్శి నస్కంటి నాగభూషణం ,14567క్షేత్ర స్థాయి అధికారి నాగరాజు సూపరింటెండెంట్ అరుంధతి మండల ఫోరం అధ్యక్షుడు చిగుళ్ళపల్లి నర్సింహులు వెంకటేష్వరప్ప సత్యనారాయణ గౌడ్ విజయ్ కుమార్ చంద్రశేఖర్ అశోక్ ప్రేమ్ సుధాకర్ శివయ్య ఆనందం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీతో దేశం మరింత అభివృద్ధి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని అయితే మన దేశం సురక్షితంగా ఉండి, మరింత అభివృద్ధి చెందుతుందని కౌకుంట్ల మండల కేంద్రంలోని వెంకటగిరి గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు, లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ స్పూర్తితో యువత రాణించాలి

### - జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని బిసి కాలనీలో 8వ వార్డ్ కౌన్సిలర్ జయమ్మ కొట్టేష్ అధ్వర్యంలో ఏర్పాటు డిటిపిఎల్ ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయ కార్యక్రమనంతరం జడ్పీ చైర్ పర్సన్ సరిత ప్రసంగిస్తూ వేసవికాలం పురస్కరించుకుని పట్టణంలో క్రీడలకు ప్రముఖత్య ఇస్తూ టోర్నమెంట్ నిర్వహించడంతో యువత శారీరక దృఢత్వం మానసిక ఉత్సాహం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు టి.శ్రీనివాసులు, మహేష్, జయకృష్ణ, బిల్డర్ రామకృష్ణ,నంబర్ నర్సింహులు, గోపాల్ వర్మ, స్వామి నాయుడు,రాము యాదవ్, సాయన్న,కృష్ణయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## రేపు జిల్లా సదస్సు కరపత్రం విడుదల



**పాలమూరు మేజర్ న్యూస్:** పూలే అంబే ద్కర్ జయంతుల సందర్భంగా రాజ్యాంగాన్ని రక్షించు కుందాం అనే అంశంపై ఈనెల 25న సిఐటియూ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న జిల్లా సదస్సు కరపత్రాన్ని సామాజిక సంఘాల నాయకులు సోమవారం విడుదల చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, నాయకులు మాణిక్యం రాజు, టిపిఎస్కే జిల్లా కన్వీనర్ వీకురుమూర్తి, డిబిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఖయ్యూం మాట్లాడారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి రద్దు చేయడానికి కుట్రలు చేస్తు, మనస్మృ తిని అమలు చేసి ప్రజల మధ్య వైశమ్యాలు పెంచుతుందని ఆరోపించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు బిజెపితగినగుణపాఠం చెప్పాలని కోరారు.

## జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రకటించని కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు నెలలైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, గత ప్రభుత్వ నోటిఫికేషన్ లకు సంబంధించిన ఉద్యోగ నియామక పత్రాలు అందించి కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనంగా చెప్పుకుంటున్నారని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క నోటిఫికేషన్ విడుదల కాలేదని మరి ఏ విధంగా 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాడో తెలంగాణ ప్రజలు అయోమయంలో ఉన్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దగూడెం గ్రామంలో మండల కోశాధికారి కే రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మా రాష్ట్రం మాకోస్తే మా ఉద్యోగాలు మాకు వస్తాయనే నినాదంతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లు కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని అప్పటి వరకు డిగ్రీ చదివిన ప్రతి విద్యార్థికి నెలకు రూ.4వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ఖమ్మం, తుక్కుగూడ సభల వేదికగా హామీ ఇచ్చారని, 18 ఏళ్లు పైబడిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్కూటీ అందిస్తామని ,ఐదు నెలలైనా జాబ్ క్యాలెండర్ లేదు, నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదని, ఉచిత స్కూటీ హామీ అతీగతీ లేదని ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి నేడు దాని ప్రస్తావని తీయడానికి ఇష్టపడని కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రజలందరూ నిలదీయాలని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో ఉంచడానికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడి బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ ,మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, యువ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, బూత్ కమిటీ అధ్యక్షులు పెంటయ్య, శ్రీహరి , రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌లో ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర



**మక్తల్, మేజర్‌న్యూస్:** మక్తల్ పట్టణంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జన్మ దినోత్సవ సందర్భంగా వీరా హనుమాన్ విజయ శోభయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన గుర్రాల రథంపై 8 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి స్థానిక మక్తల్ పట్టణంలోని చత్రపతి నగర్ శివాలయం నుండి శోభాయాత్ర ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఉడిపి పేజావర మఠం ధర్మ ప్రచార విధ్వాన్ కె. రాఘవేంద్ర చార్య మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముడి ప్రతిష్టాపన తర్వాత జరుగుతున్న మొదటి హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా శోభాయాత్రలో పాల్గొనడం మన అందరి సౌభాగ్యం అని అన్నారు. చత్రపతి నగర్ శివాలయం నుండి ప్రారంభమైన వీర హనుమాన్ విజయ శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా సాగుతూ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయమునకు చేరుకొని పూజలు గావించి ప్రసాద వితరణ గావించినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ కొండయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మారెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు రాజుల ఆశి రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు ఆశప్ప, పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ రావు, బజరంగ దళ్ జిల్లా సహ ప్రముఖ్ వాకిటి రమేష్, ప్రఖండ ప్రముఖ్ పసుపుల భీమేష్, ప్రఖండ సహ ప్రముఖ్ రాహుల్, మండల ప్రముఖ్ నరేష్, పట్టణ ప్రముఖ్ మూర్తి, సహ ప్రముఖ్ రామాంజనేయులు, గో రక్షా ప్రముఖ్ నాగరాజు, అక్షయ్, శ్రీనివాసులు, అమ్రేష్,మనీ, ఆనంద్, శివ, వివిధ పార్టీల ప్రతినిధులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి కర్ని స్వామి, చందాపురం చంద్రశేఖర్, నాగప్ప, రవి, కట్ట సురేష్,చంద్రశేఖర్ గౌడ్, మందుల నరేందర్ మంజునాథ్,తదితర ధార్మిక సంస్థల ప్రతినిధులు, యువకులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలలో స్థానిక అభ్యర్థి, విద్యావంతుడు, మన ప్రాంత సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజా సేవకు అంకితం అయిన అర్.యస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ కోరారు. వనపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యములో వనపర్తి మండలం అప్పాయిపల్లి, గుంత తండా, కిరియతాండ, మాన్య తండా లలో ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలను తాండ ప్రజలను కలిసి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రె గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మండల అధ్యక్షుడు మాణిక్యం, సింగల్ విండో చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి, వనపర్తి మండల మాజీ అధ్యక్షులు విష్ణు యాదవ్, దేవర్ల నరసింహ నాయకులు అశోక్ రావు, చందాపూర్ కురుమూర్తి, చిట్యాల రాము, అచ్చుతాపురం ఆశన్న నాయుడు, రాజు, ఆంజనేయులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోండి

### - జిహెచ్ఎం నరేష్ - ప్రతిభ సాధించిన విద్యార్థులకు సన్మానం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్ఎం నరేష్ అన్నారు. మంగళవారం పాఠశాల చివరి రోజు అయిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. పై తరగతులకు వెళ్ళడం మాత్రమే కాదు,ఈ తరగతిలో వారు సాధించిన ప్రగతి అంతకంటే ప్రధానమైనదని,తల్లి దండ్రులు ఫలితాలపై కాకుండా వారి ప్రగతి గురించి తెలుసుకుని మెరుగు పరచడానికి సహకరించాలిని ఆయన అన్నారు. 6 నుండి 9 తరగతుల వరకు ఫలితాలను తెలియజేసి,ఆన్లైన్ ద్వారా పొందిన ప్రతి తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించారు.వేసవి సెలవుల్లో తిరిగేకుండగా తీవ్ర వేడి గాలుల ప్రభావం ఉంటుందని, సెలవుల్లో కథల పుస్తకాలు చదవడం,మొబైల్,టీవీలు చూడడాన్ని తక్కువ చేయడం, వ్రాత, చిత్ర లేఖన నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి సలహాలు, సూచనలను ఇచ్చారు. గద్వాల ఆర్యవైశ్య సంఘం వారు విద్యార్థులు చదువుకోవడానికి 50కథల పుస్తకాలను పంపిణీ చేశారు. సెలవుల్లో చదువుకోవడానికి బుక్ బ్యాంక్ లో ఉన్న పై తరగతి పుస్తకాలను కూడా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియమ్మ,సభ్యులు, ఉపాధ్యాయులు జానకమ్మ, అనిత, సుమలత, వీణా కుమారి, నాగరాణి, ప్రసన్న కుమార్, వెంకత్రాములు, అరుణ, ఈరన్న120 గురు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## భారతదేశంలో సుభిక్షంగా ఉండాలంటే కమలం గుర్తుకే ఓటు వేయాలి

### పాలమూరు పార్లమెంటు మీడియా సెల్కో కన్వీనర్ సుంకు ఉమేష్ కుమార్



**పాలమూరు మేజర్ న్యూస్ :** పాలమూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని డి.కె. అరుణమ్మ కి మద్దతుగా కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీ గా గెలిపించాలని మండల కేంద్రమైన ధన్వాడ లో 226%ఉ%227బూతులలో బిజెపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలమూరు పార్లమెంట్ మీడియా సెల్ కో కన్వీనర్ సుంకు. ఉమేష్ కుమార్, బూతు అధ్యక్షులు లంకాల. గోవర్ధన్ గౌడ్, ఎర్రగుంట్ల. విజయకుమార్, సంద. నర్సింహా, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం మాదిరిగానే మంగళవారం రోజు కూడా తోట్ల హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో కలుశా ఆరాధన పూజ, హనుమాన్ విగ్రహానికి అభిషేకం, భక్తులకు అన్నదానం, ప్రసాదం, నైవేద్య కార్యక్రమం మందర్ షెట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శరణప్ప గురుస్వామి, హనుమాన్ మాల 41 రోజుల మాల దీక్షపరులు, మంగలి అఖిల్, బండి అఖిల్, బండి గణేష్, అనిల్ రెడ్డి సచిన్, నరేష్, అభి, మల్లేష్ , శ్రీకాంత్, నందకుమార్, రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నేడు ఇరుముడి కార్యక్రమము ఉంటుందని తెలిపారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న విద్యార్థికి



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని అనుగొండ ప్రాథమిక పాఠశాల 2023-24 విద్యా సంవత్సరంలో హాజరులో 209/213 రోజులు హాజర్రై, వార్షిక పరీక్షలలో 90% పైన మార్కులు సాధించి, తరగతి లీడర్‌గా మరియు పాఠశాల లీడర్‌గా అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని యన్.వినీత 5వ తరగతికి 2023-24 ఉత్తమ విద్యార్థి పురస్కారం అందజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేష్, అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పి.సి చైర్మన్ యం.నాగమణి ఉపాధ్యాయులు జె.ప్రేమ్ కుమార్, బి.టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు ఎంపికైన గొల్లపల్లి విద్యార్థులు



**రేవల్లి మేజర్ న్యూస్:** ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలలో గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు మధురిమ, మానస, మనిషా, దివ్యశ్రీ, యమున, అశ్రీత్ సిద్ధార్థ్, మురళి, కార్తీక్ లు.కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠశాల నుండి ఎంపికవడం తమకు చాలా ఆనందంగా ఉందని,వారు ఇలాగే చదువులో కష్టపడి ఇంకా మంచిగా చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలి కోరుతున్నామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు కార్వాంగ గోపాల్, శేఖర్ రావు, వెంకటమ్మ లు విద్యార్థులను అభినందించారు.

## విద్య వైద్య రైతు సంక్షేమంపై ప్రభుత్వ దృష్టి పెట్టాలి
## - శోభన్ బాబు సేవాసమితి స్టేట్ చైర్మన్ రామకృష్ణ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విద్యా వైద్యం రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ రాష్ట్ర శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ తమ్మలి రామకృష్ణ కోరారు శుభకార్యాలకు హాజరై గోపాల్పేటకు వచ్చి హైదరాబాదుకు వెళుతూ విలేకరులతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా విద్య వైద్యం రైతు సంక్షేమం గురించి ఆలోచించాలని తెలిపారు ముఖ్యంగా కుటుంబానికి కావలసిన వ్యక్తి అనారోగ్యానికి గురై మృతి చెందితే ఆ కుటుంబం వీధిపాలవుతుందని ఇలాంటి సంఘటనలు ఉంటాయని కావున వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ రోజుల్లో ఏ పార్టీ కానీ ఏ నాయకుడు గానీ పూర్తిస్థాయిలో నిజాయితీగా ముందుకు వెళ్లడం కష్టంగా ఉందన్నారు జీవితంలో రాజకీయం అనేది ఒక భాగం మాత్రమే జీవితమే రాజకీయం అని ఆలోచించేవారికి ఇబ్బందిగా ఉంటుందని వివరించారు ఏ పార్టీ వారైనా ప్రజల తీర్పును గౌరవించా లన్నారు శోభన్ బాబు సేవాసమితి ద్వారా మునుముందు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మంగళవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన శ్రీ వీరభద్ర కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరంలో కంటి వైద్యులు వీరభద్ర 120మందికి కంటి పరీక్షలు నిర్వహించారు, అతి తక్కువ ఖర్చుతో మందులు, కళ్ళజోళ్ళు అందిస్తామని తెలిపారు, సర్వేంద్రియానం నయనం ప్రధానమని మన పెద్దలు కంటి ప్రాముఖ్యతను చెప్పకనే చెప్పారని అటువంటి నేత్రాలను జాగ్రత్తగా పరిరక్షించుకోవాలన్నారు, కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు, విటమిన్ ఎ, పాలు, ఆహారంలో ఎక్కువగా తీసుకోలని సూచించారు, టీవీలు, ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించవద్దని పేర్కొన్నారు, కంప్యూటర్ వినియోగం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఖర్చు లేకుండా కంటి ఆరోగ్యాన్ని పరిక్షించుకునే చిట్కాలు ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి 24 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి లలిత ముదిరాజ్ 24వ. వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రవికుమార్ ఆధ్వర్యంలో పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో అభిషేకాలు, అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, వారిదాంపత్య జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, మక్తల్ నియోజకవర్గం అభివృద్ధికి పడమటి ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి శ్రీహరి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని ఆంజనేయస్వామి ఆశీర్వాదం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. నర్సిములు,గణేష్ కుమార్, సురేష్ కుమార్ గుప్తా, గొల్లపల్లి నారాయణ, పెద్దింటి మల్లేష్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, బిల్డర్ తాయప్ప, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ అస్సాముద్దీన్, వాకిటి హనుమంతు, గుంతల రవికుమార్, కల్లూరి గోవర్ధన్, గార్లపల్లి అశోక్, బహదూర్ ,దీపక్, శ్రీనివాసులు, మహమ్మద్ శోకత్, బోయ నరసింహ, మిస్కిన్ నాగరాజు, వడ్డే బాలరాజ్, కృష్ణయ్య, మొగులప్ప, నరసింహ, రాము, మైపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా మండలశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇంటింటి ప్రచారము చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ వృద్ధులకు చేయూత పథకం ద్వారా ప్రతినెల 4000 రూపాయలు ఇస్తానని మాట ఇచ్చి మరచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి స్కీమ్ లో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోలి రాజుగారు బిజెపి సీనియర్ నాయకులు అరవింద్ యాదవ్ బోడ అక్షయ్ సతీష్ కుమార్ గౌడ్ నోముల చంద్రగౌడ్ నల్లగంతుల రాఖీ వెలిజాల హనుమంతు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** అమ్రాబాద్ గ్రామంలో మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ వైఖరి మరియు విధి విధానాలు నచ్చక బిఆర్ఎస్ పార్టీకి 15 మంది పార్టీకి రాజీనామా చేసి డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీ తో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కేంద్రంలోని ఇండియా కూటమిని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని వారు పేర్కొనడం జరిగింది. శాసనమండలి సభ్యులు దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బి.ఆర్.యస్ పార్లమెంట్ అభ్యర్థి అర్. ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ కంబాలపురంలో ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖి నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలు వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను పలకరించి వారి సమస్యలు అడిగి తెలుకొని వారికి మనోధైర్యం కలిపించారు. కూలీలు మాట్లాడుతూ కె.సి.ఆర్ పాలనలో సాగు, త్రాగునీటి కి ఇబ్బంది లేకుండే అని, కరెంట్ 24 గంటల కరెంట్ వట్టిదని అన్నారు. శ్రీధర్ మాట్లాడుతూఆర్.యస్.ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలు అమలు చేయిస్తామని అందుకే కె.సి.ఆర్ ఆశీర్వదించిన ప్రవీణ్ సార్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## మహనీయుల పాఠ్యపుస్తకాల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎల్లికల్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహనీయుల పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మహనీయుల స్ఫూర్తిగా విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యం ఎంచుకొని సాధన చేసినప్పుడే అనుకున్నది సాధిస్తామని క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్ని చర్ల రమేష్ విద్యార్థులకు సూచించారు, 2500 పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు, క్లాస్ మెంట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్, గుబ్బ కిషన్, అవోపా హైదరాబాదు సహకారంతో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా కల్మిచర్ల రమేష్ ను శాలువతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి
## - అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయా సెక్టార్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ సూచించారు. మంగళవారం అసిస్టెంట్ రిటర్నింగ్, కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ అధికారి కార్యాలయంలో 27 మంది సెక్టార్ అధికారులకు మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎలక్షన్ కు సంబంధించిన పలు అంశాలపై సమావేశం నిర్వహించారు, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్ల డిస్ట్రిబ్యూషన్ ఈనెల 25 నుండి మే 8 తేదీ వరకు బూత్ లెవెల్ అధికారుల ద్వారా సంబంధిత ఓటర్లకు పంపిణీ చేయాలని సూచించారు, సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు, ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**చారకొండ, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లిలో మంగళవారం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సభకు చారకొండ మండలంలోని ఆయా గ్రామాల నుంచి అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు తరలి వెళ్లిన వారిలో ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, సింగిల్ విండో డైరక్టర్ జగన్మోహన్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి అంజయ్య, జేసీబీ వెంకటయ్యగౌడ్, చారకొండ పట్టణ అధ్యక్షుడు లింగారం లక్ష్మన్ గౌడ్, పసుల వెంకట్రెడ్డి, నర్సింహచారి, జూలూరి లక్ష్మన్, రవిగౌడ్, వీరబోజ, సత్తార్, చారకొండ విజయ్, మోతిలాల్, వెంకటేష్ కాంగ్రెస్ అభిమానులు తదితరులున్నారు.

## కందిరీగా తాండ లో బోరు వేయించిన యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని కందిరీగ తండా ప్రజలు నీటి ఇబ్బందులు తీర్చడానికై తన సొంత డబ్బులతో యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ బోరు వేయించారు. ఇంతటి వేసవిలో ఉన్న జలాలే ఎండిపోతున్న తరుణంలో మూడు ఇంచుల నీరు రావడం జరిగిందని, ఈశుభతరుణంలో కందిరీగ తాండనాయకులుసునీల్ నాయక్, మాజీ ఎంపిటిసి నాగరాజునాయక్, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. యువనాయకుడు సాయి ప్రసాద్‌యాదవ్‌ను గ్రామప్రజలు అభినందించారు.

# ఉమామహేశ్వరంలో భక్తులు ఇచ్చిన 6.16 లక్షల విరాళం పక్కదారి

## - అవినీతికి పాల్పడ్డ వ్యక్తిని గుర్తించిన ఆలయ అధికారి ఈవో

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మండలపరిధిలో గల శ్రీశైల ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో ఆలయంలో నిర్వహించే అన్నదానానికి భక్తులు విరాళంగా ఇచ్చిన 6.16 లక్షల రూపాయలు వ్యక్తిగత అవసరాల కోసం ఆలయ ఉద్యోగి శంకర్ ఉపయోగించుకున్నారు విరాళాలు పక్కదారి పట్టినట్లు గుర్తించామని పూర్తిస్థాయిలో విచారణలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో శ్రీనివాసరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

# హనుమాన్ దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆంజనేయస్వామి కోరుకున్నట్లు ఆయన తెలిపారు, ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# సీఎం సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి నామినేషన్ కార్యక్రమం అనంతరం బిజినపల్లిలో సీఎం బహిరంగ సభకు అచ్చంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐఎన్‌టీయూసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళా సంఘం నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొదటిసారిగా నాగర్ కర్నూల్ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా వారికి ఐఎన్టియుసి మరియు మహిళా విభాగం ధర్నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బిజినపల్లిలో జరిగే బహిరంగ సభకు అచ్చంపేట నుండి ఐఎన్టీయూసీ మరియు మహిళా విభాగం కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళుతున్నామని అన్నారు. ఐఎన్టీయూసీ అధ్యక్షులు మహబూబ్ అలీ ఉప్పునుంతల్ మండల్ ఐఎన్‌టిసి అధ్యక్షులు మేకల రామచంద్రయ్య అచ్చంపేట మహిళా విభాగం అధ్యక్షురాలు సుశీల, ఐఎన్టీయూసీ మండల ఉపాధ్యక్షులు మౌలానా, ఐఎన్‌టిసి మీడియా ఇంచార్జ్ జహంగీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమ్లా నాయక్, జై కాంగ్రెస్ డాక్టర్ వంశీకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు.

# పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచేందుకు డప్పు వాయిస్తున్న ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి నామినేషన్ కార్యక్రమం మరియు బిజినపల్లిలో భారీ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని డప్పు వాయిస్తు పిలుపునిస్తూ పార్టీ శ్రేణులను కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలన్న సంకల్పమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తన కారుకు చలో బిజినపల్లి బహిరంగ సభ కు సంబంధించిన స్టిక్కర్ను స్వయంగా అంటించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోపతయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# పుట్టపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి

**కొకుంట్ల మేజర్ న్యూస్:** కొకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టపల్లి గ్రామ పురవీధుల నుండి జై శ్రీరామ్ అంటూ నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి జడ్చర్ల నియోజకవర్గ యువనేత చింపోడు అభిమన్యురెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం రాజాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో యువసేన సభ్యులు కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు చోట్ల యువసేన సభ్యులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అంతకుముందు యువసేన సభ్యులు రాజాపూర్ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ జన్మదిన వేడుకల్లో పలువురు భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, అభిమన్యు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన రాములోరి బ్రహ్మోత్సవాలు



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని సిర్సనగండ్ల సీతారామ చంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఈనెల 16 నుంచి ప్రారంభమైన సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఏకాంతసేవ, ద్వాదశ ఆరాధన కార్యక్రమాలతో మంగళవారం ముగిశాయని ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో మల్లెల రఘులు తెలిపారు. ఏకాంత సేవలో స్వామి వారికి ఆలయ అర్చకులు అభిషేకం, నిత్య పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ అర్చకులు దేరం మురళీధరశర్మ, దేరం లక్ష్మణశర్మ, దేరం ప్రవీన శర్మ, దేరం అనంతరామశర్మ, దేరం గోపికృష్ణశర్మ, దేరం వేణుగోపాలశర్మ, దేరం రఘుశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జేపల్లికి పోలింగ్ కేంద్రం ఏర్పాటు : తహసీల్దార్ కేసీ ప్రమీల



**చారకొండ, మేజర్‌న్యూస్:** లోక్ సభ ఎన్నికల్లో నేపథ్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని చారకొండ మండలం జూపల్లిలో ఉన్న 130వ పోలింగ్ కేంద్రాన్ని జేపల్లిలో ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ కేసీ ప్రమీల తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో జేపల్లి పంచాయతీల్లోని దొడ్లపల్లి, దొంతలగుట్టతండా, నేమలిగుట్టతాండ ఓటర్లు జూపల్లికి వచ్చి తమ ఓటును వినియోగించుకొనేవారని తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం కోసం జేపల్లిలోనే పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించ నికోవాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని మండలంలో 14, కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలంలో 7 మొత్తం 21 పోలింగ్ కేంద్రాలున్నాయని తహసీల్దార్ కేసీ ప్రమీల పేర్కొన్నారు.

# కేసీఆర్ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేద్దాం

## - జెడ్పి వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ దగ్గర ఈ నెల 26న నిర్వహించే మాజీ సీఎం కేసీఆర్ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చెయ్యాలని జెడ్పి వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య పిలుపునిచ్చారు. మండలంలోని మాచారం, పోలేపల్లి గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యనాయకులతో మంగళవారం ఆయన సమావేశాలు నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచులు రవి, పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్, రవి, తిరుపతియ్య, రవిగౌడ్,బాల్ నాగయ్య, నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్, పాలమూరులోని క్లినిక్‌ల సీజ్

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తెలవడంతో మిడ్జిల్ మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన బావని జయలక్ష్మి అబార్షన్ చేసుకోవడం వల్ల చనిపోయినట్లు జిల్లా వైద్యాధికారులు తెలిపారు. ఆదివారం సోషల్ మీడియాలో వచ్చిన వార్తకు స్పందనగా సోమవారం నాడు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, డాక్టర్ తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి డాక్టర్ శివకాంత్ స్థానిక వైద్యాధికారి వేముల గ్రామానికి వెళ్లి చనిపోయిన బావని జయలక్ష్మి ఇంటిని సందర్శించి విషయాలు తెలుసుకోవడం జరిగినది. అక్కడ వారిచ్చిన సమాచారం ప్రకారం పాలమూరు జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ వెనకాల ఉన్న భాగ్యనగర్ కాలనీ పాలకొండ తండాలో వరలక్ష్మి అబార్షన్ చేయడం జరిగిందన్నారు. దీని ఆధారంగా జయలక్ష్మి ని కలిసి ఆమె క్లినిక్ ను డాక్టర్ తిరుపతిరావు జిల్లా మాస్ మీడియా అధికారి , బృందం మూసివేస్తూ నీ దగ్గరికి చనిపోయిన జయలక్ష్మి ని ఎవరు పంపారు అని విచారించగా మిడ్జిల్ గ్రామం నుండి ఆర్ఎంపి డాక్టర్ రమేష్ పంపారని తెలపడంతో మిడ్జిల్ గ్రామంలోని రమేష్ క్లినిక్ ని డాక్టర్ శశికాంత్ బృందం మూసివేయడం జరిగినది. అబార్షన్ చేసుకోవడానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగినప్పుడు చనిపోయిన జయలక్ష్మి వ్యవసాయ పని కోసం కాలువ గట్టులో నడుస్తున్నప్పుడు జారీ పడడం వల్ల కడుపునొప్పి వచ్చి రక్తస్రావం జరగడం వల్ల చేయించుకున్నామని తెలిపారు.

# 5వ రోజు ఆరు నామినేషన్ల దాఖలు



**మహబూబ్‌నగర్,మేజర్ న్యూస్:** లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5 వ రోజైన మంగళవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం (6) మంది అభ్యర్థులు (7) సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి గా జి.రాకేష్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 20న ఒక సెట్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థుల్లో మల్లెల హరిందర్ ఈ నెల 19న ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసి, తిరిగి ఈరోజు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. టీ.విష్ణు వర్ధన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా,స్వతంత్ర అభ్యర్థులుగా అనీసుర్ రహమాన్ ఒకసెట్, హనుమేష్ ఒక సెట్, కారు కొండ శ్రీనివాసులు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మహబూబ్ నగర్ లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.రవి కుమార్ నామినేషన్లను స్వీకరించారు.

# అభిమన్యు రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం



**రాజాపూర్, మేజర్ న్యూస్:** జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ యువనేత సమాజసేవకులు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి చింపోడ్ అభిమన్యురెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని మండలాల యువత మండల అధ్యక్షులు జడ్చర్ల లోని శ్రీ సత్యేశ్వర అనాథ మానసిక, దివ్యంగులకు, అన్నదానం చేశారు. అభిమన్యు రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదానం ఏర్పాటుచేసిన వారికి ఆశ్రమ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్, జడ్చర్ల మండల యువత అధ్యక్షులు వల్లూరి వీరేష్, సర్పంచ్ సేవ్యానాయక్, అజీమ్, చిరంజీవి, మల్లేష్, యాదయ్య, శాంతయ్య ,రాజు లచ్చిరామ్ నాయక్, నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొకుంట్ల మండలంలో హనుమాన్ జయంతి



**కొకుంట్ల మేజర్ న్యూస్:** కొకుంట్ల మండలంలో హనుమాన్ జయంతి సందర్భంగా కొకుంట్ల పూర వీధుల నుండి బైక్ ర్యాలీలతో, జైశ్రీరామ్ అంటూ నినాదాలతో హనుమాన్ జయంతి నిర్వహించారు. హనుమాన్ జయంతి హిందూమతంలో చాలా ముఖ్యమైన పండుగ. దీనిని దేశవ్యాప్తంగా గొప్ప అభిమానులతో స్మరించుకుంటారు. హనుమంతుని భక్తులు ఉపవాసం ఉండటం దేవాలయాలను సందర్శించడం పూజలు చేయడం మరియు వారి ప్రార్థన స్థలాన్ని ఇతరులతో అలంకరించడం ద్వారా ఈ రోజును పాటిస్తారు. ఈ పవిత్ర సందర్భాన్ని హనుమాన్ జనమోత్సవ్, ఆంజనేయ జయంతి హనుమాన్ జయంతి మరియు భజరంగ బలి జయంతి అని కూడా పిలుస్తారు అని కొకుంట్ల మండల యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్ద సంఖ్యల పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీ గురులోకామసంద్ ప్రభును దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**- మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి,తాండూరు ఎమ్మెల్యే ప్రత్యేకంగా దర్శించుకున్నారు**

**- కొడంగల్ ప్రాంతానికి రుణపడి ఉంటానని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి**





**మద్దూరు మేజర్ న్యూస్:** మద్దూరు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి లో వెలసిన శ్రీ గురులోకామసంద్ ప్రభు దేవస్థానము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం రోజు మద్దూరు పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అనంతరం మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి భావోజీ జాతర ఉత్సహాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గురులోకామసంద్ ప్రభు దేవస్థానం దక్షిణ భారతదేశంలోనే గిరిజనులకు అత్యంత ప్రత్యేక దేవస్థానం అని కొడంగల్ నియోజకవర్గానికి సీఎంగా నేను రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గం 8 మండలాల మండల పార్టీ అధ్యక్షులు జి నరసింహ రఘు వర్ధన్ రెడ్డి నరసింహులు గౌడ్, నందవరం ప్రశాంత్ వెంకట్రావు వివిధ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తేనే మాదిగలకు న్యాయం

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిజెపి అధికారంలోకి వస్తేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి మంద కృష్ణ మాదిగ, ఎంపీ రాములు, నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ లు హాజరయ్యారు, ఈ సందర్భంగా సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఏ బి సి డి ఎస్సీ వర్గీకరణ బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు, మాదిగలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మోసం చేస్తూనే ఉందని ఆరోపించారు, కాంగ్రెస్, బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని జోస్యం చెప్పారు, బిజెపి అధికారంలోకి రావాలని, మళ్లీ మోడీ ప్రధాని కావాలని అప్పుడే వర్గీకరణ సాధ్యమవుతుందన్నారు, వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని వివరించారు, మాదిగలకు న్యాయం చేసే బిజెపి పార్టీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు, అనంతరం ఎంపీ రాములు మాట్లాడుతూ నరేంద్రుని పాలనలో అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు, ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని, బిజెపికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ ప్రాంతాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, నాయకులు యెన్నం శేఖర్ రెడ్డి, నరెడ్ల శేఖర్ రెడ్డి, బందేలా రామచంద్రారెడ్డి, కృష్ణ గౌడ్, రాఘవేందర్ గౌడ్, రాంభూపాల్ రెడ్డి, గంగాధర్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందని నమ్మి ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటువేశారని ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాసరెడ్డి. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం బీ ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి మండల కార్య నిర్వాహక సమావేశం మిడ్జిల్ ల కేంద్రంలోని ఎంవీస్ ఫంక్షన్ హాల్లో సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 70యేండ్లు అధికారం లోవుండి చేసిందేమి లేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రైతుల కొరకు రైతు భీమ, రైతుబందు, రుణమాఫీ వంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 4నెలలు కావస్తున్న అమలు చేస్తన్నాన అరుగ్యారంటి పథకాలను ఇంతవరకు అమలుచేయ లేదని ఏద్దేవ చేసారు.బీజేపీ ప్రభుత్వం పది యేండ్లలో ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలు ఎందుకు ఓటువేసి గెలిపించమని బాధపడుతున్నారని అన్నారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో నీళ్లు నిధులకు కొదవలేదని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీళ్ల కరువు ఏర్పడిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వందల హామీలు ఇచ్చారని అవి అమలుకవనీ ప్రజలకు తెలియచేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సుదర్శన్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు యాదవ్, జిల్లా నాయకులు బాల్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, బాలు,జంగారెడ్డి, బంగారు, కరుణాకర్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ చారీ, ప్రతాప్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## రేపు యశోద కేర్ హాస్పిటల్‌లో ఉచిత సంతాన సాఫల్యత క్యాంపు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** సంతానం లేని వారికి కోసం అవిరా ఫెర్టిలిటీ హాస్పిటల్ వారు రేపు నారాయణపేట జిల్లా కేంద్రం, పాత బస్ స్టాండ్ దగ్గర ఉన్న యశోద కేర్ హాస్పిటల్ లో ఉచిత సంతాన సాఫల్యత క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతం లో %×ఖ×% లేదా %×ఎఖీ% ద్వారా వైఫల్యాలు చెందినవారు.%ూజూూ% వల్ల సంతాన సమస్య కలిగిన వారు అనేక సార్లు గర్భ స్రావాలు సమస్యలు, వీర్య కణాలు తక్కువగా ఉన్నవారు, అలాగే తక్కువ స్పెర్మ్ కౌంట్ వల్ల సంతానలేమి సమస్య ఉన్నవారికి ప్రీ మెచ్యూర్ మెనోపాస్ ప్రెగ్నెన్సీ ద్వారా ఇప్పటికీ సంతానం సాధ్యమవుతుందని ఫెలోపియన్ ట్యూబ్స్ మూసుకుపోయినందువల్ల సంతానలేమి సమస్య వస్తుంది. కాబట్టి ఇలాంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు రేపు ఉదయం 10 గంటల నుండి మూడు మధ్యాహ్నం 3 గంటల వరకు జరగబోయే ఉచిత క్యాంపు లో ఉచిత రిజిస్ట్రేషన్ , ఉచిత కన్సల్టేషన్ ఇవ్వబడును, కౌన్సిలింగ్ లో రిజిస్టర్ అయినవారికి హైదర్ బాద్ లో ఉన్న హైటెక్ సిటీ బ్రాంచిలో సెమన్ అనాలసిస్ అల్ట్రా సౌండ్ స్కాన్ ఉచితం అందించబడతాయని కాబట్టి ఇట్టి అవకాశాన్ని సంతానం లేక బాధపడుతున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు.

## వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని రైస్ మిల్లర్లు, సినిమా థియేటర్ల నిర్వాహకులు, వస్త్ర వ్యాపారులు, కిరాణం, వివిధ దుకాణాల యజమానులు ఈనెల 30వ తేదీలోపు మున్సిపల్‌కార్యాలయం నుండి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి తీసుకోవాలని కమిషనర్ ఆశ్రిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడువులోపు లైసెన్సులు తీసుకొని వారికి పెనాల్టీ రుసుము విధిస్తూ సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు, అదేవిధంగా నూతనంగా ఇల్లు నిర్మించుకున్న వారు ఇంటి నెంబర్ తీసుకోవాలని, అసెస్మెంట్ చేయించుకొని వారు చేయించుకోవాలని సూచించారు, ఈనెల 30వ తేదీ లోపు మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత డాక్యుమెంట్స్ సమర్పించి అసెస్మెంట్ చేయించుకుని ఇంటి నెంబర్ తీసుకోవాలని కమిషనర్ సూచించారు, లేనిచో రెవెన్యూ రికవరీ యాక్ట్, తెలంగాణ పురపాలక సంఘం యాక్ట్ 2019 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.

## ఘనంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠ - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



**బిజినాపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని గౌరారం తండాలో కొత్తగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామీ వారి ప్రతిష్ఠ,ధ్వజ స్తంభ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామీ వారి దేవాలయం నిర్మాణం కోసం స్వంత డబ్బులు 3 లక్షలు,తాను ఎమ్మెల్యే గా వున్నప్పుడు గత ప్రభుత్వంలో 10 లక్షల రూపాయల మంజూరు చేయించడం జరిగింది అని అన్నారు,గ్రామంలోని ప్రజలు అందరూ ఈ దేవాలయంలో ప్రతి రోజు స్వామీ వారికి నిత్య పూజలు చేయాలని కోరారు,అనంతరం మర్రి జనార్దన్ రెడ్డి పూలమాలలు, శాలువాలతో కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసరి భారతి



**ఐజ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ విసి కే పార్టీ అభ్యర్థిగా, జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మండల పరిధిలోని మేడికొండ గ్రామ వాస్తవ్యులు దాసరి భారతి తండ్రి దాసరి రాముడు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు, ఈమె ఎమ్మెస్సీ నర్సింగ్ మరియు ఎల్.ఎల్.బి క్రిమినల్ కోర్స్ చేసింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మార్పు కోసమే, తెలంగాణ భవిష్యత్తు కోసం, తాను నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు ఆమె తెలియజేశారు, నాగర్ కర్నూల్ కి, రైల్వే లైన్ సాధించి, డొమెస్టిక్ ఎయిర్ పోర్ట్ ను, ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది, భవిష్యత్తులో ఉమ్మడి మహబూబ్నగర్ కేంద్రంగా, ఐటీ టవర్స్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలియజేశారు, భారతక్కానే క్యాప్షన్ ట్రెండింగ్లో ఉంది, ఈసారి నాగర్ కర్నూల్ బరిలో, ఇద్దరూ చదువుకున్న యువతులు పోటీ చేయడం, కొత్త రాజకీయానికి నాంది పలుకుతోంది.

## పాలిటెక్నిక్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి**

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైదరాబాదులోని దుర్గాబాయి దేశముఖ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో 2024-2025 విద్యా సంవత్సరానికి మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీర్ (డీసీఈ), డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (డీఈఈఈ), డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ (డీ సీఎంఈ), డిప్లొమా ఇన్ ఎలక్ట్రా నిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (డీఈసీఈ) కోర్సులలో 60 సీట్లు చొప్పున విద్యార్థినిలకు కేటాయించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన, తల్లి లేదా తండ్రి చనిపోయిన అనాధ బాలికలతో పాటు నిరుపేద విద్యార్థినిలు, అక్రమ రవాణా బాధిత బాలికలు తమ విద్యార్హతలతో కూడిన ధ్రువపత్రాలను దరఖాస్తుకు జతపరచాల్సి ఉంటుందన్నారు. వీరు పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. దివ్యాంగులకు మూడు శాతం సీట్లు కేటాయిస్తార న్నారు. అనాధ బాలికలకు కులము, ఆదాయ ధ్రువపత్రాలు అవసరం లేద న్నారు. పేరెంట్స్ మరణ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంద న్నారు. గద్వాలలోని రెండవ రైల్వే గేట్ శివాలయం రహదారిలో ఉన్న బాల రక్షాభవన్ లో దరఖాస్తు ఫారాలు లభిస్తాయని చెప్పారు. దరఖాస్తుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జత చేసి మే రెండవ తేదీలోగా కార్యాలయంలో సమర్పించాలని ఆమె వివరించారు. ఎంపికైన విద్యార్థినిలకు మూడేళ్ల పాటు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తారన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456